# సుబ్బు ఐడియా!

పేరూరు బాలసుబ్రహ్మణ్యం

''ఉల్లిపాయలు కిలో ఎంతా?'' అడిగాడు జోగి లింగం.

'వెయ్యి రూపాయలు'' కిలో కొనే ముఖమేనా ఇది? అన్నట్టు కేర్‌లెస్‌గా చెప్పింది షాపుయజమాని.

జోగిలింగం తన జేబులోని జీతం డబ్బును ఒకసారి చూసుకుని ధైర్యం చేసి అరకిలో కొన్నాడు.

''టమోటా ఎంత?''



''కిలో ఎనిమిది వందలు.'' అవీ అరకిలో కొన్నాడు.

కారట్ పావుకిలో నాలుగు వందల చొప్పున, వంకాయలు కిలో నాలుగు వందలా యాభై చొప్పున. వంకాయలు కిలో నాలుగు వందలా యాభై చొప్పున, పాలకూర కట్ట రెండు వందలిచ్చి, జీతం తర్వాత మొదటి ఆదివారం కాబట్టి మటన్ కొనలేక కోడిగుడ్డు ఒక్కొక్కటి నూట యాభై రూపాయల చొప్పున నాలుగు గుడ్లు ఆరువందలకు కొని బస్టాపు దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

లింగం కాపురముంటున్న 'గోవిందా కాలనీ' విసిరేసినట్టు సిటీకి దూరంగా వుంటుంది. ఆదివారాలు ఇలా సిటీకొచ్చి ఇంటికి కావలసిన కూరగాయల్ని కొనుక్కుని వెళుతుంటాడు జోగి లింగం.

ఇంతలో సిటీబస్ వచ్చి ఆగింది. జేబు చూసుకుంటే రెండు వందలే వుంది. నాలుగు కిలోమీటర్ల దూరం వున్న గోవిందా కాలనీకి ఏడు వందల రూపాయలు చార్జీ!

లింగం బస్సు ఎక్కే ఆలోచనను మానుకుని ఇవ్వాళ నడక తప్పదనుకుని అక్కడ్నుంచి బయలు దేరబోతుంటే తన కొలీగ్ ఆంజనేయులు బస్సు కిటికీలో నుంచే. ''లింగం బస్సు బయలుదేరబోతోంది త్వరగా ఎక్కవయ్యా!'' అన్నాడు ఆతృతగా.

''నేను నడిచే వస్తా. మీరెళ్ళండి.'' అన్నాడు లింగం నింపాదిగా.

''అదేంటి? ఈమధ్య కొత్తగా నడక..''

''ఏంలేదు. నాకు షుగరుందిలే. నడిస్తే మంచిదని, వ్యాయామంగా కూడా వుంటుందని డాక్టర్ చెబితే నడుస్తున్నా.'' అని చిన్న అబద్ధమాడేసాడు లింగం.

''అవునవును. లోభికి అన్నీ తెచ్చి పెట్టుకున్న జబ్బులే.'' వ్యంగ్యంగా గొణిగాడు మిత్రుడు.

''లోభి అంటున్నారు ఎవర్నీ?''

''లోభి కాదయ్యా లింగం. లో బీపీ కూడా వుందేమో చెకప్ చేయించుకో అంటున్నా.'' అని తప్పించుకున్నాడు ఆంజనేయులు.

బస్సు బయలుదేరింది.

మార్కెట్ నుండి కాలినడకన నడిచి నీరసించిపోయి ఇంటికి చేరిన లింగం, కూరగాయల సంచిని గోడకు ఆనించి, భార్యను కాఫీ పట్టుకు రమ్మని కేకేసి ముఖం కడుక్కొని వచ్చి ఈజీ ఛైర్‌లో నడుం వాల్చాడు.

పూచిక పుల్లలా వున్న జోగిలింగం పరమలోభి అయితే, ఏనుగు పిల్లలా వున్న సుబ్బలక్ష్మి శుద్ధ అమాయకురాలు. లావుగా వున్నా, భర్త కంటికి ఎప్పుడూ రంభలా కనపడాలని బామ్మ చెప్పిన చిట్కాల్ని గుర్తు పెట్టుకుని అందం కోసం నానా తంటాలు పడుతుంటుంది. అందులో భాగంగానే అపుడపుడు పళ్లరసాలు, కూరగాయల గుజ్జు ముఖానికి పట్టిస్తుంటుంది.

సుబ్బు వేడి వేడి కాఫీతో భర్తకు ఎదురుగా వచ్చి నిలబడింది. ఇదేదో ముఖం కనిపించని దెయ్యమనుకుని భయపడి కెవ్వుమని అరవబోయి, తర్వాత అది తన అర్థాంగేనని గ్రహించిన లింగం ''అరకిలో టమోటాల్ని రోజుకొకటి చొప్పున వారం రోజులు వంటకు వాడుకోమంటే ఇలా గుజ్జు తీసి ముఖానికి పూసుకుంటావా?'' అని కోపంతో సుబ్బుని ఒక్క తన్ను తన్నాడు.

ఆ దెబ్బకు ఒకదాని పై ఒకటి పెట్టి వున్న దొంతి కుండలు పగిలి అందులో వున్న బియ్యం, పప్పులన్నీ నేలపాలైపోయాయి. కలలో భార్యను తంతున్నాననుకుని, నిజంగా దొంతికుండల్ని తన్నేసామనుకుని లింగానికి అర్థమయ్యేలోపే జరగాల్సిందంతా జరిగిపోయింది.

ఆ శబ్దం విన్న సుబ్బు వంటగదిలో నుంచి కాఫీ కప్పుతో అక్కడకు వచ్చి ''అయ్యో రామా! ఏమిటండీ ఇదీ? ఈ మధ్య రాత్రిళ్ళే అనుకున్నా. పగలు కూడా ఇలా ప్రవర్తిస్తున్నారు. మా పుట్టింటి వాళ్ళు మన పెళ్ళిలో పెట్టిన అరివేణు కుండ సారె మొత్తం పగిలిపోయాయి కదండీ..'' అంది బాధగా.

''ఏం చేయమంటావే. ఉదయాన్నే వచ్చిన కల నిజమవుతుందని పెద్దలు చెప్పారు. అదే జరిగితే ఈ కుటుంబాన్ని నేనెలా ఈడ్చుకురాగలను. అరకిలో టమోటాలు నాలుగు వందలిచ్చి కొన్నట్టు కల వచ్చిందే. నువ్వేమో కూరగాయల్ని ముఖానికి గుజ్జుగా వాడేస్తున్నావ్. ఇలానే చేసావంటే ఏదో ఒక రోజు నీకు విడాకులు ఇచ్చేడం గారంటీ.''

''అయ్యో రామా. అలా గుజ్జు పూసి నెలరోజులైందండీ. మీకు అందంగా కనిపించాలనుకున్నానే గానీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని కాదండీ. మీరు మొదట వేడి వేడిగా ఈ కాఫీ తాగండి చెప్తాను.'' అని కాఫీ అందించింది సుబ్బు.

లింగం కాఫీ కప్పు నోటికి అందించి ఓ గుటక వేసి ఏదో జరగరానిది జరిగిపోయినట్లు '' ఏంటే ఈ కాఫీలో చక్కెర బస్తానే వేసేసినట్లున్నావే? ఇలా చేస్తే ఈ కొంప కొల్లేరు కాదు.. సునామీ అవుతుంది. అయినా ఆకారంలో గున్నఏనుగంతవున్నావ్.. ఎందుకూ? తెలివితేటలు ఆవగింజంత కూడా లేదే నీకు ఛీ!ఛీ!'' అని అరచి గీపెట్టి నానా రాద్ధాంతం చేసాడు.

**''అయ్యో రామా. అలా గుజ్జు పూసి నెల రోజులైందండీ. మీకు అందంగా కనిపించాలనుకున్నానే గానీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని కాదండీ. మీరు మొదట వేడి వేడిగా ఈ కాఫీ తాగండి చెప్తాను.''**

పాపం సుబ్బు బిక్క మొఖం పెట్టి, ముక్కు చీది పైటతో కళ్ళొత్తుకుంది. అది గమనించిన లింగం పెద్దసహన మూర్తిలా భార్య గడ్డం పట్టుకుని ప్రేమ వొలకబోస్తూ ''సుబ్బూ! కాస్త పొదుపు నేర్చుకోవే..'' అన్నాడు.

సుబ్బు అమాయకంగా సరేనని తలూపి దొంతి కుండలు పగిలినందుకు కాక భర్త కాళ్ళకు దెబ్బ తగిలిందేమోనని జండూబామ్ మర్దన చేసి తన మంగళ సూత్రాన్ని కళ్ళకు అద్దుకుంది.

లింగం తనొక్కడే కష్టపడి సంపాదిస్తుంటే భార్య తేరగా ఇంట్లో కూర్చుని తినేస్తోందని నమ్మేరకం. ఇంట్లో వంటా వార్పూ, బట్టలుతకడం లాంటి పన్లు భార్యామణి చేసే చాకిరీ కింద అనుకోడు. తన సంపాదనంతా భార్య ఖర్చుచేసేస్తోందని తెగ బాధ పడిపోతూ బట్టలు మాయకున్నా సోపుల్ని అరగదీసేస్తోందనీ అన్నం చిమిడిపోయేటంతగా గ్యాసునూ, గాలీ వెలుతురూ వున్నా ఫ్యాన్లూ, లైట్లూ వాడేసి కరెంటును వృథాగా వాడేస్తోందని రోజూ నస పెట్టేస్తుంటాడు.

అంత సణుగుడు భరిస్తున్నా సుబ్బు మాత్రం అమాయకంగా 'అవునేమో నేను పొదుపు చేయక అన్నీ వృథా చేస్తున్నానేమో' అనుకునే రకమే తప్ప ఎదురించే ధైర్యం, తెలివితేటలు లేని వాటం.

లింగం ఆఫీసుకు వెళ్లగానే సుబ్బు తీరికగా హాల్లో కుర్చీలో కూర్చుంది. ఆమెకు 'ఆకారం ఏనుగంత. తెలివి ఆవగింజంత.' అన్న భర్త మాటలే చెవిలో ప్రతిధ్వనిస్తున్నాయి. ఎలాగైనా తను ఓ తెలివైన పొదుపైన పని చేసి భర్త చేత 'నా భార్య ఆకారంలో ఏనుగంతైనా తెలివిలో కొండంత' అనిపించాలని ఓ ఐడియా కోసం దీర్ఘాలోచనలో పడింది.

అపుడే అటుగా నెత్తిన ఎండుకట్టెల మోపుతో వెళుతున్న ఓ వ్యక్తి ''కిరసనాయిలు రేటు మండిపోతుండాది. గ్యాసు ధర పేలిపోతుండాది. పొయ్యిలో నెలనాళ్ళు చౌకగా మండేది ఈ కట్టెల మోపు ఒక్కటే నక్కా..! మోపు యాభయ్యేనక్కా..'' అని రాగం తీస్తూ వెళుతున్నాడు.

ఆ పాట విన్న సుబ్బుకి వెంటనే ఫ్లాష్‌లా ఓ ఐడియా తట్టింది. ఒక మోపు నెలరోజులు మండితే మూడు నెలలకు నూటయాభై. అదే మూడు నెలలు వచ్చే ఒక గ్యాసుకు నాలుగు వందల రూపాయలు. అంటే రెండు వందలా యాభై మిగులు. అని లెక్క లేసుకుని వెంటనే ఒక మోపు ఎండుకట్టెలు బేరమాడి నలభైరూపాయలకే కొన్నది.

వంటగదిలోని గ్యాస్ సిలెండర్‌ను అటకపైకి ఎక్కించేసింది. మూడు రాళ్ళతో ముచ్చటగా పొయ్యి ఏర్పాటు చేసి కట్టెలతో మంట పెట్టింది.

లింగం తన ఐడియాని మెచ్చుకుని తనని ముద్దులతో ముంచెత్తేస్తున్నట్లు కాలనీవాళ్ళంతా చేరి తనకు తాను తలెత్తుకుని గర్వంగా భర్తను చూస్తున్నట్టు ఊహలలోకెళ్ళింది సుబ్బు.

సిగరెట్ దమ్ములాగి నోటి గుండా వదలకపోతే పొగ ముక్కుల్లో, కళ్ళల్లో వచ్చేస్తే ఎలా వూపిరాడకుండా అయిపోతుందో..అలా ఆ పచ్చి కట్టెల పొగ, పొగ గూడు లేని కారణంగా ఆ ఇంట్లో నుండి ఎలా బయటకెళ్లాలో తెలియక కిటికీల నుండీ, తలుపుల ద్వారా నల్లని కారు మేఘాల్లా బయటకొస్తుంటే, ఆ కాలనీ మహిళలు ఇల్లు తగలబడిపోతోందని కంగారుగా అరచి గీపెట్టారు. వాళ్ళలో ఒక వీర వనిత ఇంకొక అడుగు ముందుకేసి 108 కి ఫోన్ చేసి ఫైర్ ఇంజన్‌ను రప్పించేసింది. వాళ్ళు బయటనుంచే నీళ్ళు కొడుతున్నారు. ఇదంతా చూస్తూ ఇంటి ఓనరు లబోదిబోమంటున్నాడు. ఇంతలో ఓ యువకుడు ధైర్యం చేసి ఇంట్లోకి దూరాడు.

ఊహల్లో విహరిస్తున్న సుబ్బుని ''అక్కా! అక్కా!'' అని కుదిపి కదిలించాడు. ఆ కుదుపుతో ఈ లోకంలోకి వచ్చిన సుబ్బు కమ్ముకుపోయిన పొగలు చూసి పొయ్యి వూదే వూబన కర్ర కోసం వెదకసాగింది. అది గమనించిన ఆ యువకుడు ఆమెను ఎత్తుకొచ్చే శక్తిలేక చెయ్యిపట్టుకుని బరబరా బయటకు ఈడ్చుకొచ్చేసాడు.

ఆఫీసు నుండి ఇంటికొచ్చిన లింగం- సుబ్బు గ్యాసు పొదుపు కథంతా విని గుండెలు బాదుకున్నాడు.

లింగం గుండెలు బాదుకున్నది సుబ్బు గ్యాస్ సిలెండర్‌ని అటకెక్కించి పొయ్యి మంటేసినందుకు కాదు. ఆ మంట వల్ల పొగ అంటుకుపోయిన గోడలకు వెల్ల వేయించాలని. ఇంటి ఓనరు వెయ్యి



## ఎంత ఎదిగిపోయావయ్యా...

**అ**మితాబ్ బచ్చన్– ముంబయి ఫిలిం ఇండస్ట్రీలో మకుటం లేని మారాజు. నటనలో ఆయనొక సూర్యతేజం అయినా నల్ల పుకార్లు నీలి మబ్బులా అప్పుడప్పుడు వచ్చి ఆయన్ని చుట్టుకుంటూనే వుండేవి. కానీ అవన్నీ, సినిమా విజయాలతో కొట్టుకుపోయాయి. అది రేఖాతో ఎఫయిరే కానీండి, పర్వీన్‌బాబీమీద దూకుడే కానీండి. అలాగే ఎబి కార్పొరేషన్‌లో లొసుగులు, తాజాగా కౌన్ బనేగా కోరోపతిలో జరిగిన కుంభకోణాలు ఏవీ ఆయన కీర్తికి మచ్చకాలేకపోయాయి. ఆయన అభివృద్ధిని అటకాయించలేకపోయాయి. అందుక్కారణం అమితాబ్ సత్ప్రవర్తన, సంస్కారం. బ్లాక్ చిత్రంలో అమోఘమైన నటనను ప్రదర్శించి స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకున్న అమితాబ్ ఈ ఘనతంతా డైరక్టర్‌దే అని, ఆయన తనమీద నమ్మకముంచి మంచి పాత్రనిచ్చినందుకు, అంత మంచి దర్శకుని చిత్రంలో నటించే అవకాశం యిప్పించిన భగవంతునికి ఆయన కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఒక మనిషి ఔన్నత్యం ఎత్తుని బట్టి కాదు, హృదయలోతులను బట్టి అని చెప్పడానికి బిగ్‌బి నిదర్శనం కదూ! *గ్రేట్ అమిత్‌జీ!*

రూపాయలు వసూలు చేస్తే, ఫైర్ ఇంజన్ వాళ్ళు మామూళ్ళంటూ ఆరువందలు వసూలు చేసుకెళ్ళినందుకు గుండెలు బాదుకున్నాడు.

లింగం సుబ్బుని నానా చివాట్లు పెట్టి, కోపంలో ఏ అఘాయిత్యం చేసుకుంటుందోనని మళ్ళీ సముదాయించి ఆ పై పొదుపు పైన గంట క్లాస్ తీసుకున్నాడు. అయినా ఆ రాత్రి నిద్రపట్టలేదు లింగానికి. పదహారు వందలు పోయినందుకు పిచ్చెక్కిన కోతిలా ఆ రాత్రంతా అటు ఇటూ పచార్లు చేస్తూనే వున్నాడు.

వారం గడిచింది. అయినా పొయ్యి తాలూకూ పొగ మాత్రం లింగం రూపంలో సుబ్బుని వదలక నస పెడుతూనే వుంది.

పాపం సుబ్బు ఒక రోజు సాయంత్రం తలపై చేతులు పెట్టుకుని 'తన వలన భర్తకు ఎంత నష్టమో! ఎన్ని ఇబ్బందులో కదా!' అని ఆలోచిస్తూ వుండగా కరెంటు పోయింది. క్యాండిల్ వెలిగించాలని అగ్గిపెట్టె కోసం వెతికింది. కనిపించలేదు. అగ్గిపెట్టె కోసం ఎదురింటికి వెళ్ళడానికి వీధి దాటబోతుంటే కరెంటు వచ్చి వీధిలోని ట్యూబ్‌లైట్లు ఒకసారి కన్నుకొట్టి వెలిగాయి. అప్పడే సుబ్బు మెదడులో ఓ ఐడియా కూడా వెలిగింది. ఆలస్యం చేయక వెనక్కి తిరిగి ఇంట్లోకొచ్చి వీధి వైపునున్న కిటికీని బార్లా తెరచింది. ఇంట్లో లైట్లన్నీ ఆర్పేసింది. కిటికీలోనుండి వీధి లైటు వెలుతురు ఆ ఇంట్లోకి మసక మసకగా ప్రసరిస్తోంది. కరెంటు ఆదా! ఆనందంతో సుబ్బు కళ్ళలో కనిపించిన తృప్తిని వర్ణించడం ఎవరికీ సాధ్యం కాదు. వంట పనులన్నీ ఆ వెలుతురులోనే పూర్తి చేసింది.

ఇంతలో కాలింగ్ బెల్ మోగడం విని తలుపు తెరచి లింగానికి స్వాగతం పలికింది. లైట్లు ఆర్పేసి తన తెలివితో ఇంట్లోకి వెలుతురు ఎలా రప్పించిందో చూపింది సుబ్బు.

ఆ మసక వెలుతులో భోజనం వడ్డించింది భర్తకు. కరెంటు ఖర్చు లేదనేసరికి మూన్ లైట్ కింద స్టార్‌హోటల్‌లో తిన్నంత ఆనందం (పిసినారి)గా, హాయి (లోభి)గా తిన్నాడు లోభి (జోగి) లింగం.

సుబ్బు సాయంత్రం నుండీ పూర్తిగా కరెంటు ఆదా చేసి వంట వార్పూ అన్నీ ఆ వెలుతురులోనే చేసిందనేసరికి, తన పొదుపు (లోభి)తనం నేర్చుకున్నందుకు సుబ్బును పొగడ్తలతో ముంచెత్తి, అమాంతంగా కౌగిలించుకుని, పైకెత్తాలని చూసాడు. వెదురుపుల్ల, ఏనుగు పిల్లను లేపడం సాధ్యం కాదని విరమించుకుని మంచం మీద వాలాడు లింగం.

సుబ్బు వంటగదిలోకి భోజనం చేయడానికి వెళ్ళింది.

అంతలో లింగానికి కడుపులో ఏదో దేవినట్లు అనిపించి పైకిలేచాడు. దేవరింపు ఎక్కువై కడుపంతా సుడిగాలిలా తిప్పేసి బయటకొచ్చేస్తుండటంతో పరుగుపరుగున బాత్‌రూమ్‌కెళ్ళి మూడు సార్లు వాంతి చేసుకున్నాడు.

"ఏమండీ! ఇటు చూడండీ!" అని గట్టిగా కేక పెట్టింది సుబ్బు. నీరసంగా చూసాడు లింగం.

సుబ్బు భోజనం తింటున్న కంచంలోనుంచి ఓ బల్లిని తోకపట్టుకుని పైకి లేపి చూపింది. చీకట్లో భోజనం వండేటపుడు పడిన బల్లి వల్లనే తనకు వాంతులు అయ్యాయని, ఫుడ్ పాయిజన్ అయిందని అర్థమయ్యేలోపే సుబ్బు కూడా బొళుక్కున హాల్లోనే కక్కేసింది.

సుబ్బు, లింగం ఇద్దరూ ఆ కరెంటు పొదుపు గండం నుంచి బయటపడటానికి కార్పొరేట్ హాస్పిటల్‌కు నాలుగువేల రూపాయలు సమర్పించుకున్నారు.

పాపం లోభి (జోగి) లింగం!

★